

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 26-08-2025 | సంపుటి - 24 | సంచిక - 109 | రూ : 4 | పేజీలు: 8


## బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు వర్తించేది 5.8 శాతమే



2లో

## త్వరలో 40వేల ఉద్యోగాలు..



- 'ఉస్మానియా'ను ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల్లా మారుద్దాం
- భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తే.. వర్సిటీని లేఅవుట్లుగా చేసి అమ్మేస్తుంది
- విద్యార్థులూ.. గంజాయి, డ్రగ్స్ మత్తులో మునగకండి
- 15 రోజుల్లో కోదండరాంను ఎమ్మెల్సీని చేస్తాం.. ఎవరడ్డుకుంటారు?
- ఉస్మానియా విశ్వవిద్యాలయం వసతి గృహాల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : త్వరలో ప్రభుత్వంలోని ఖాళీలను గుర్తించి 40 వేల పోస్టులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రూ.80 కోట్లతో నిర్మించిన విద్యార్థుల వసతి గృహాలను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులు, ఆచార్యులనుద్దేశించి మాట్లాడారు. ''ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్రం అవిభక్త కవలలు.. ప్రత్యేక రాష్ట్ర మలిదశ ఉద్యమంలో రాజకీయ నాయకులు, పార్టీలు కాడి కింద పడేసినప్పుడు ఓయూ ప్రాంగణం ఊపిరిపోసింది. ప్రొఫెసర్ కోదండరాం రాజకీయ జేఏసీ పోరాటం, తెలంగాణ బిడ్డలు శ్రీకాంతాచారి, యాదయ్యల ఆత్మబలిదానంతో ఉద్యమం తారస్థాయికి వెళ్లింది. దేశాన్ని అభివృద్ధి తరువాయి 2లో

## అమెరికా 50 శాతం సుంకాలు.. రేపు పీఎంవోలో కీలక సమావేశం



2లో

- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- ఎగుమతిదారుల కోసం రేపు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం



2లో

## రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

- కీలక రంగాల్లో ఉద్యోగాలకు ఆహ్వానం!
- రష్యాలో భారతీయులకు ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుదల
- ముఖ్యంగా మెషినరీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్
- రష్యన్ కంపెనీలు భారత నైపుణ్యంపై ఆసక్తి చూపుతున్నాయని వెల్లడి
- ఇప్పటికే నిర్మాణం, టెక్స్‌టైల్ రంగాల్లో వేలాది మంది భారతీయులు
- రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ కీలక విషయాలు వెల్లడి

## ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు...

*ఒక్కొక్కరికీ రూ.1 లక్ష*



2లో

## అభిషేక్ మను సింఘ్వీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



2లో

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రయత్నాలు
- మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి
- రిజర్వేషన్ల అమలుపై సలహాలు తీసుకోవడానికి ఢిల్లీకి వచ్చినట్లు భట్టి విక్రమార్క వెల్లడి

## ఇది ఆరంభం మాత్రమే: మంత్రి లోకేశ్

- మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి
- తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి
- మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన
- సబ్సిడీతో పాటు ఈవీలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు
- విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు
- రాబోయే ఏడాదిలో మరో 4,800 మందికి పథకం విస్తరణకు ప్రణాళిక



**అమరావతి, ఆగస్టు 25:** రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని తరువాయి 2లో




2లో

## తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

## దమ్ముంటే దొంగ ఓట్ల లెక్క తేల్చండి

*: కాంగ్రెస్‌కు డీకే అరుణ సవాల్*



2లో


- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రయత్నాలు
- మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి
- రిజర్వేషన్ల అమలుపై సలహాలు తీసుకోవడానికి ఢిల్లీకి వచ్చినట్లు భట్టి విక్రమార్క వెల్లడి

# రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

**రష్యా, ఆగష్టు 25:** రష్యాలో భారతీయ నిపుణులకు, కార్మికులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. సంప్రదాయ రంగాలతో పాటు ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి కీలకమైన విభాగాల్లోనూ రష్యన్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడానికి అధిక ఆసక్తి చూపుతున్నాయి. ఈ విషయాన్ని రష్యాలో భారత రాయబారిగా వ్యవహరిస్తున్న వినయ్ కుమార్ స్వయంగా వెల్లడించారు. ఆయన ఇటీవల రష్యా ప్రభుత్వ వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ కీలక విషయాలను పంచుకున్నారు. రష్యాలో మానవ వనరుల అవసరం ఉందని, అదే సమయంలో భారత్‌లో నైపుణ్యం కలిగిన మానవశక్తి అందుబాటులో ఉందని వినయ్ కుమార్ తెలిపారు. "ప్రస్తుతం రష్యా చట్టాలు, నిబంధనలు, కోటా పరిమితులకు లోబడి అక్కడి కంపెనీలు భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయి. ఇప్పటివరకు ఎక్కువగా నిర్మాణ, టెక్స్‌టైల్ రంగాల్లోనే మనవాళ్లు పనిచేస్తున్నారు. అయితే, ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక విభాగాల్లోనూ వారి అవసరం పెరుగుతోంది" అని ఆయన వివరించారు. భారతీయులు అధిక సంఖ్యలో రష్యాకు వస్తుండటంతో రాయబార కార్యాలయంపై పనిభారం కూడా పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం వచ్చి వెళ్లే వారికి పాస్‌పోర్ట్‌ల పునరుద్ధరణ, పిల్లల జనన ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్‌లు పోగొట్టుకున్నప్పుడు అందించే సేవలు వంటి కాన్సులర్ సేవలు ఎక్కువగా అవసరమవుతున్నాయని తెలిపారు. అమెరికా, కెనడా, యూకే వంటి పాశ్చాత్య దేశాలు వలసల విషయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తున్న తరుణంలో, రష్యా భారతీయులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్ రష్యా మధ్య ఎప్పటినుంచో బలమైన స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రష్యాలో భారతీయులకు ఉపాధి అవకాశాలు పెరగడం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అభిషేక్ మను సింఘ్వీతో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**హైద్రాబాద్, ఆగష్టు 25 :** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో సమావేశమయ్యారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు న్యాయపరంగా ఎటువంటి చిక్కులు లేకుండా చూసేందుకు సలహాలు తీసుకోవడానికి ఢిల్లీకి వచ్చినట్లు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్విని కలిసి న్యాయ సలహాలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మంగళవారం ఢిల్లీ పర్యటనను ముగించుకుని బీహార్‌కు వెళ్లనున్నారు.

# ఇది ఆరంభం మాత్రమే: మంత్రి నారా లోకేశ్

(మొదటిపేజీ తరువాయి)
ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# అమెరికా 50 శాతం సుంకాలు..

**ఢిల్లీ, ఆగష్టు 25:** భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) రేపు, అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది. "చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు...

**ఆంధ్రప్రదేశ్, ఆగష్టు 25:** ఆంధ్రప్రదేశ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఈ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన సీఎం, వారి విజయాలను కొనియాడారు. పేదరికాన్ని జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. "వజ్రం అయినా సానబెడితేనే దాని విలువ తెలుస్తుంది. అలాగే మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల సాధించిన ఫలితాలు వారి సమర్థతను రుజువు చేస్తున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీనీట్ సెంటర్లలో కోచింగ్ పొంది ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్‌లలో 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీట్లు సాధించారు. సచివాలయంలో నన్ను కలిసిన సందర్భంగా, వారు తమ సంతోషాన్ని నాతో పంచుకుంటే ఎంతో సంతృప్తి కలిగింది. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందిన వారికి మెమొంటోతో పాటు ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహకం అందించి అభినందించాను. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా కొత్తగా మరో 7 ఐఐటీనీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. సరైన సదుపాయాలు, శిక్షణ, సాయం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా మన విద్యార్థులకు ఉంది. వీరి విజయం ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు వివరించారు. తమ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గురుకులాల్లో లభించిన నాణ్యమైన విద్య ఎంతగానో దోహదపడ్డాయని విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని వారు పేర్కొన్నారు.

# త్వరలో 40వేల ఉద్యోగాలు

(మొదటిపేజీ తరువాయి)
పథంలో నడిపించిన పీవీ నరసింహారావు, ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్‌రెడ్డి, ఉద్యమస్ఫూర్తిని రగిలించిన జార్జిరెడ్డి, గద్దర్‌లు ఈ యూనివర్సిటీ బిడ్డలే. అలాంటి ఓయూను గత పదేళ్లలో పట్టించుకోలేదు. నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఓయూ అభివృద్ధికి వేగంగా చర్యలు తీసుకున్నాం. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల్లా మారుద్దాం. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన 'కాళేశ్వరం' పాపాలే భరిస్తున్నాం.. ఓయూ అభివృద్ధికి రూ.3 వేల కోట్లు ఇవ్వలేమా. ఓయూకు వచ్చేందుకు పోలీసులు ఆంక్షలు విధించారంటూ విమర్శించారు. విద్యార్థులతో మాట్లాడేందుకు వచ్చా. డిసెంబరులో మళ్లీ వస్తా. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో సభపెట్టాలి. వర్సిటీలో ఒక్క పోలీస్ కూడా లేకుండా ఆదేశాలిస్తా. వర్సిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందిస్తే వెంటనే అమలు చేస్తా.

*** నిస్పృహతో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం**

అబద్ధాల సంఘం పేరుతో వాట్సప్.. సామాజిక మాధ్యమాలతో పబ్బం గడుపుతున్న భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తే ఓయూను లేఅవుట్లుగా వేసి అమ్మేస్తుంది. అధికారం పోయిందన్న నిస్పృహతో ప్రజా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోంది.. రాష్ట్రంలో ఎక్కడా ఏనుగులు, సింహాలు లేవు... కంచ గచ్చిబౌలి భూముల్లో కృత్రిమమేధ సాయంతో ఏనుగులు, సింహాలను సృష్టించారు. వాటిని చంపుతున్నామంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే.. తండ్రీకొడుకులు అసహనానికి గురవుతున్నారు. ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ వద్దంటూ రూ.కోట్లు ఖర్చుచేసి సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు. ఎందుకంటే వారికి మినహా ఎవరికీ పదవి ఉండొద్దు. ఇదేం పైశాచిక ఆనందం? మరో 15 రోజుల్లో కోదండరాంను ఎమ్మెల్సీని చేస్తా. ఎవరడ్డుకుంటారు. విద్యార్థులు చదువుకుంటామంటే.. గొర్రెలు, బర్రెలు, చేపల రుణాలిప్పిస్తామంటూ మోసాలకు పాల్పడ్డారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ఈగిల్ ఫోర్స్ తీసుకొస్తే వద్దంటున్నారు. హైడ్రాను ససేమిరా అంటున్నారు. సన్నబియ్యం..రేషన్ కార్డులొద్దు అంటున్నారు. వీరు నిజంగా తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు. మేం ఇందుకు విరుద్ధం.. మా పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లుగా మారాలి. విద్యార్థులూ వారి ఉచ్చులో పడకండి.. మా మంత్రులందరూ అందుబాటులో ఉంటారు. విశ్వవిద్యాలయాల్లో ఎలాంటి సమస్యలున్నా చెప్పండి. వాటిని పరిష్కరించే పూచీ నాది.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రైవేటు రంగంలో 1.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇప్పించాం.

*** చదువొక్కటే మీ తలరాతను మారుస్తుంది**

'ఇంజినీరింగ్, డిగ్రీ చదివే కొందరు విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటుపడ్డారు. మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు. మీకు మంచి భవిష్యత్తు ఉంది.. డ్రగ్స్.. గంజాయి మత్తులో పడకండి.. చదువొక్కటే మీ తలరాతను మారుస్తుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం సహా రాష్ట్రంలోని ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలల్లో చదువుకున్న వారంతా గొప్ప వ్యక్తులుగా మారారు. పిన్నవయసులోనే ఐపీఎస్‌గా మారిన సీవీ ఆనంద్, టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం మీకు ఆదర్శప్రాయులు. ఓటు హక్కును రాజీవ్‌గాంధీ 18 ఏళ్లకు తగ్గించినా... శాసనసభల్లో పోటీకి 25 ఏళ్ల నిబంధన అలాగే ఉంది. దీనిపై ఓయూలోని మేధావులు, ఆచార్యులు ఆలోచించండి.. యువ నాయకత్వ అవసరం రాష్ట్రానికి ఉంది. తెలంగాణలో 1831 సంవత్సరాలున్న వారు 65 శాతం మంది ఉన్నారు. వీరిలో కొందరు సింగపూర్, అమెరికాలకు వెళ్లి అక్కడ సంపద సృష్టిస్తున్నారు. మన యువకులు మన రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి" అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సింగరేణి కాలరీస్, హెచ్ఎండీఏలు ప్రాయోజితులుగా ఉన్న ఉపకార వేతనాల పథకాలను సీఎం ఆవిష్కరించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఐఏఎస్‌లు యోగితారాణా, శ్రీదేవసేన, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఉస్మానియా వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, జేఎన్‌టీయూ వీసీ టి.కె.కె.రెడ్డి, అంబేద్కర్ వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇనుపకంచెలను అడ్డుగా ఉంచారు. ఓయూ లోకి సీఎం రాకను నిరసిస్తూ కొందరు విద్యార్థులు ఆందోళనకు దిగారు.

# దమ్ముంటే దొంగ ఓట్ల లెక్క తేల్చండి...

హైదరాబాద్, ఆగస్టు 25: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సాధించిన 8 స్థానాలు దొంగ ఓట్ల పుణ్యమేనంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ ఆరోపణలపై మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహేశ్ గౌడ్ వ్యాఖ్యలను ఖండించిన ఆమె... కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే దొంగ ఓట్ల వ్యవహారాన్ని తేల్చాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ... "దొంగ ఓట్ల గురించి కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. అలాంటి ఓట్లతో గెలిచే అలవాటు కాంగ్రెస్‌కే ఉంది. ఓటమి ఎదురైనప్పుడు మాత్రమే వారికి ఫేక్ ఓట్లు గుర్తుకొస్తాయి" అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయని, అలాంటప్పుడు దొంగ ఓట్లతో బీజేపీ మాత్రమే ఎలా గెలుస్తుందని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌ల మధ్య నలిగిపోతున్న మహేశ్ కుమార్ గౌడ్, తీవ్ర నిరాశతో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని డీకే అరుణ విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపించారు. బలహీనవర్గాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డిని పదవి నుంచి తప్పించి బీసీ నేత అయిన మహేశ్ కుమార్ గౌడ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారం తలకెక్కి కాంగ్రెస్ నేతలు మతిభ్రమించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 25:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న 1623 పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం నియామక ప్రకటన జారీ చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులతో పాటు ఆర్టీసీ ఆసుపత్రుల్లో 7 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. అర్హత కలిగిన వైద్యులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. వచ్చే నెల 8 న ప్రారంభం కానున్న దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 22వ తేదీన ముగుస్తుందని తెలిపింది. జోన్‌ల వారీగా భర్తీ చేపట్టనున్న ఈ పోస్టులలో మల్టీజోన్ 1లో 858, మల్టీజోన్ 2లో 765 ఖాళీలు వున్నాయి. కాంట్రాక్ట్ విధానంలో ఇప్పటికే పనిచేస్తున్న వైద్యులకు పోస్టుల భర్తీలో




20 పాయింట్లు కేటాయిస్తామని అధికారులు వివరించారు. కాగా, విభాగాల వారీగా పోస్టులు, ఇతర అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్ చూడాలని పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు వర్తించేది 5.8 శాతమే

- **10 శాతమంటూ భాజపా తప్పుడు ప్రచారం**
- **కేటీఆర్‌కు చెల్లితో ఆస్తి పంచాయితీ**
- **పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్**

కరీంనగర్, మహబూబాబాద్‌గంగాధర: బీసీ రిజర్వేషన్లు 42 శాతంలో ముస్లింలకు 5.8% మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే అది 4 శాతంగా ఉందని.. కావాలని 10% అంటూ భాజపా తప్పుడు ప్రచారం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. జనహిత పాదయాత్రలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటాయపల్లి, వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో జరిగిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో ప్రతిపక్షమే లేకుండాపోయింది. 10 మంది ఎమ్మెల్యేల సంగతి తర్వాత.. ముందు కవితతో ఉన్న కుటుంబ ఆస్తుల పంచాయితీని కేటీఆర్ తేల్చుకోవాలి. కరీంనగర్‌లో ఒకే ఇంట్లో 40 ఓట్లున్నాయి. ఓటు చోరీ జరిగిందనేందుకు ఇది నిదర్శనం. భాజపాలోని బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పదవుల కోసం భయపడుతూ.. బీసీ రిజర్వేషన్ల చట్టంపై మాట్లాడలేకపోతున్నారు. బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం పోరాడుతున్న రేవంత్‌రెడ్డిని నేను బీసీ బిడ్డగా చూస్తా' అని చెప్పారు. మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ బిహార్‌లో ఓటర్ల జాబితాల్లో తప్పులను ప్రశ్నిస్తే.. తమ నేత రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని ఈసీ విమర్శలు చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి కొండా సురేఖ, ఎంపీ బలరాంనాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. మరో విడత జనహిత పాదయాత్ర 28న నకిరేకల్ నియోజకవర్గం పరిధిలో, 29న అచ్చంపేట నియోజకవర్గంలో జరగనుంది. అంతకు ముందు గంగాధరలో ఆదివారం రాత్రి కార్యకర్త ఇంట్లో బస చేసిన మీనాక్షి నటరాజన్ ఉదయాన్నే స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహ ఆవరణలో శ్రమదానం చేశారు. మూత్రశాలలను స్వయంగా శుభ్రపరిచారు. ఆమె వెంట మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నారు.

# రైతులకు యూరియా అందించాలి

* **ప్రభుత్వం పై ధ్వజమెత్తిన ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ,**

ప్రజాస్ఫూర్తి ,ఇల్లందు: ఎరువుల కొరతపై రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ గళం విప్పింది. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం నందు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు రైతుల పక్షాన నిరసన తెలిపి వ్యవసాయ విస్తరణ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, టిఆర్ఎస్ ఫౌండర్ దిండిగాల రాజేంద్ర , కామేపల్లి కృష్ణ ప్రసాద్ , దేవి లాల్, మాట్లాడుతూ .తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న కనీసం రైతులకు యూరియా కూడా సకాలంలో సరఫరా చేయలేని పరిస్థితులలో ఉన్నదని అన్నారు. ప్రస్తుతం మండలం రైతులకు విత్తనాలు వేసిన పంటలకు ఎరువులు దొరక్క తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. పంటలు ఎండిపోవడమే కాకుండా రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారన్నారు. రైతు సమస్యలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నడు కొరత అనేది రైతులకు తెలియదన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతున్నదని ముందు చూపు లేక యూరియా సరఫరా సక్రమంగా జరగకపోవడం వల్ల రైతులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యూరియా కొరత వలన పంటల పెరుగుదల ఆగిపోవడంతో పాటు దిగుబడులు తగ్గిపోతున్నాయని,ఈ పరిస్థితుల్లో రైతు భవిష్యత్తు కష్టాల్లో పడిపోయిందని రైతులు అప్పులో కురిగిపోతున్నారన్నారు. ఇకపోతే మార్కెట్లో లభ్యమయ్యే యూరియాను బ్లాక్ మార్కెట్ గుంపులు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై పట్టించుకోకపోవడం వల్ల రైతుల మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని వారన్నారన్నారు. మండల కేంద్రాలకు తక్షణమే సమృద్ధిగా యూరియా స్టాక్ సరఫరా చేయాలన్నారు. రైతులకు ఒక్కొక్కరికి మూడు లేదా నాలుగు బస్తాలు అని కాకుండా వారి అవసరానికి ఎంత యూరియా అవసరమో ఆ మొత్తాన్ని అందజేయాలన్నారు. యూరియా పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా ఎటువంటి అవినీతి లేకుండా చేయడానికి ప్రత్యేక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు వేయాలన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకొని రైతులకు నిజమైన ధరకు ఎరువులు అందజేసేలా చూడాలన్నారు. యూరియ కొరత కారణంగా ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులకు ప్రత్యేక పరిహారం అందించాలన్నారు.



. భవిష్యత్తులో ఇలాంటి కొలతలు రాకుండా ముందుగానే ప్రణాళికతో యూరియా నిల్వలు ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన ఎరువులు ఎక్కడ ఎలా అందుబాటులో ఉంటాయో స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్నారు. రైతు సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన మండలంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిరసనలు తప్పవని వారు స్పష్టం చేస్తున్నామని రైతుల తరపున ఇస్తున్న వినతి పత్రాన్ని మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవాలని దిండుగాల రాజేందర్ చెప్పారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు, పట్టణ నాయకులు భారీ ఎత్తున ప్రదర్శనతో విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శీలం రమేష్, మండల కన్వీనర్ రేణుక, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఘాజి, ఉద్యమకారుడు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ సింగ్, ఉద్యమ నాయకులు దేవిలాల్, దేరంగుల పోశం, మాజీ ఉపసర్పంచ్ కాంట నాగరాజు,ఉద్యమ నాయకులు రామ్ నాయక్, ఉద్యమ నాయకులు భూక్య హుస్సేన్, మండల నాయకులు వడ్లురీ శ్రీకాంత్, బోడె రమేష్, చిన్నారి, జాన్ బాబు, నందు, శ్రీను, మూలగుండ్ల ఉపేందర్ రావు, యాకయ్య, వెంకట్, బుర్ర సుభాష్, గంట నారాయణ, వెంకన్న వరుస అనసూయ పట్టణ నాయకులు *పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబి *పరుచూరి వెంకటేశ్వర్లు,ఉద్యమ నాయకుడు సిలువేరు సత్యనారాయణ, ఉద్యమ నాయకుడు ఎర్రబెల్లి కృష్ణయ్య, ఉద్యమ నాయకుడు రాంలాల్ పాసి, జెకె సీనన్న, మాజీ కౌన్సిలర్ చీమల సుజాత,సన రాజేష్, కిషన్ పాసి , యువజన నాయకులులలిత్ ,ఇమ్రాన్, నారపాక వసంత్, సోషల్ మీడియా పాలడుగు రాశేఖర్, కావేటి రమేష్, రాచపల్లి శీను, తుంగ మహేష్ సుందరగిరి శీను పరిక పల్లి రవి బజారు సత్యనారాయణ, కమల్ పాసి, నందు పాసి, ఎస్ కే బాబా ఎస్పీ బాబా వంగ సునీల్ మునుగంటి శివ భాను ప్రకాష్ శ్రీకాంత్ హరిప్రసాద్ యాదవ్ ఎస్ కే చాంద్ సత్తా హరికృష్ణ, ఎస్బి సర్దార్, కమల్ పాసి రామారావు, మహిళ కమిటీ మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి,నెమలి ధనలక్ష్మి, భాగ్య, మౌనిక ,మదర్ బి పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి.. ఆచూకీ కోసం సంప్రదించండి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మతిస్థిమితం కోల్పోయిన ఓ వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన గతంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. చౌటుప్పల్ మండలం బొర్రొలగూడెం పరిధిలో 65వ నెంబరు జాతీయ రహదారిపై తిరుగుతున్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తి, జాతీయ రహదారి దాటుతుండగా, రాజమండ్రికి చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో చిన్న చిన్న గాయలయ్యాయి. సమాచారం అందడంతో అక్కడకు చేరుకొని వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రకి తరలించారు. చికిత్స చేయించడం జరిగింది. చికిత్స అనంతరం ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి, అనంతరం ఆ వ్యక్తిని చౌటుప్పల్ లోని అమ్మానాన్న ఆశ్రమంలో చేర్చడం జరిగింది. ఆ వ్యక్తి మానసిక పరిస్థితి బాగ లేకపోవడంతో, తన గురించి ఎటువంటి సమాచారం చెప్పడం లేదు . ఈ వ్యక్తి గురించి ఎటువంటి సమాచారం తెలిసినా 8712662744నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## మట్టి విగ్రహాలతో.. పర్యావరణ పరిరక్షణ

- **భారత్ సేవా సహకారఫోరం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ**
- **తెలంగాణ చాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి విగ్రహాలు ప్రతిష్టించడంతో.. పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలంగాణ చాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ట్రినిటీ హై స్కూల్ వద్ద భారత్ సేవా సహకారఫోరం చౌటుప్పల్ ఆధ్వర్యంలో బసవరాజ్ శ్రీనివాస్ సౌజన్యంతో, బి ఎస్ ఎస్ ఎఫ్ ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ చాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు. మట్టి విగ్రహాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ప్రజలంతా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. భారత్ సేవ సహకార ఫోరం సంస్థ చౌటుప్పల్ ప్రాంతంలో కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి ప్రజా సేవలో ముందుండాలని కోరారు. కార్యక్రమాన్ని నిర్వహించిన బి.ఎస్.ఎస్ ఎఫ్ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల, కేబుల్ అధినేత పోలోజు శ్రీనివాస చారి శ్రీలత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం మడిలో బోర్లపడి ఒకరు మృతి

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కొప్పు శివరాజ్ (50) అనే వ్యక్తి పొలం మడిలో బోర్లపడి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ గణేష్ తెలిపారు. సోమవారం ఉదయం తన పొలంకు నీళ్లు పెట్టేందుకు పొలం వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి ఒడ్డు మీద నుంచి పొలం లో పడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుని తండ్రి కొప్పు కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




## ఇద్దరు సీపీఐ మావోయిస్టు సభ్యులు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజ్**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఇద్దరు సీపీఐ మావోయిస్టు సభ్యులను జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తమకు అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు సోమవారం ఉదయం కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు, మహారాష్ట్ర పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో వాహనాల తనిఖీ నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఓయం భూదు అలియాస్ లోకేష్ అలియాస్ మదన్, పొడియం రామే అలియాస్ శిల్పాలను అదుపులోకి తీసుకున్నామన్నారు. భూదు ప్రస్తుతం 2009లో మావోయిస్టు పార్టీలో చేరి, 2014లో ఏరియా కమిటీ సభ్యునిగా పదోన్నతి పొందినట్లు వెల్లడించారు. పోడియం రామే 2018లో మావోయిస్టు పార్టీలో చేరి దక్షిణ గడ్చిరోలి డివిజన్‌లో పనిచేస్తుందని, 2025 మార్చిలో భూదును వివాహం చేసుకుందని వివరించారు. వీరిరువురూ మే 17న ఎస్సై శుభం హోన్మనే, కానిస్టేబుల్ కిషోర్ ఆత్రంను హతమార్చిన కేసులో నిందితులుగా ఉన్నారని, ఫిబ్రవరి 11న మౌజా ఫుల్నర్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న పోలీసులపై కాల్పులు జరిపి కానిస్టేబుల్ మహేష్ నాగుల్వార్‌ను హతమార్చిన కేసులో, 2024జూలై 06 న భమ్రాగడ్ మెయిన్‌రోడ్ వద్ద ఐఈడీని పేల్చి ఏఎస్సై మహదేవ్ మడవి, పీసీ షకీల్ షేక్‌లను గాయపర్చిన ఘటనలో, 2017 మే 03న హేమల్కస నుంచి కారంపల్లి రోడ్ వద్ద ఐఈడీ పేల్చి కానిస్టేబుల్ సురేష్ వెల్దండి మరణం, మరో 20 మంది పోలీసులు గాయపడిన ఘటనలో, మౌజా కోపాసి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న పోలీసులపై కాల్పులు జరిపి కానస్టేబుల్ కుముద్ ఆత్రంను గాయపర్చిన కేసుల్లో నిందితులుగా ఉన్నారని వివరించారు. జిల్లాలోకి నిషేధిక సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ప్రవేశించకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం నిఘా వ్యవస్థను పటిష్టం చేసినట్లు ఎస్పీ వివరించారు. మావోయిస్టులకు ఎవరూ సహాయంచేయకూడదని, వారికి మద్దతు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.




## జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి.. లేదంటే ఆందోళనకు సిద్ధం

* **జర్నలిస్ట్ ల సంక్షేమం టియుడబ్ల్యూజె తోనే సాధ్యం:**
* **టియుడబ్ల్యూజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు**

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ :కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అని,ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజె) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం టియుడబ్ల్యూ జె పనిచేస్తుందని గుర్తు చేసాడు. సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని



సూచించారు.సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా జీవించాలి

* **బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ లోని ఆయి మాత దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి 610వ అవతరణ దినోత్సవం , దేవాలయ 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయి మాత కృపా కటాక్షలు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీ నారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు మంగీలాల్ జీ, ఉపాధ్యక్షులు అర్జున్ లాల్, సెక్రెటరీ ప్రేమ్ పవార్, ట్రెజరర్ భావర్ లాల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రావణ మాస ముగింపు పూజలు



అందోలు, ప్రజాస్ఫూర్తిః శ్రావణ మాస చివరి రోజు కావడంతో సోమవారం అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలోని ఈశ్వరాలయానికి భక్తులు భారీగా తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈశ్వరుడని దర్శించుకున్నారు. శ్రావణ మాసం ముగింపు సందర్భంగా భక్తులకు ఆలయం వద్ద అన్నధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిఏటా శ్రావణమాసాన్ని పురస్కరించుకొని నోమన్నగారి వంశీయులు భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీ వస్తుందని వారు తెలిపారు.మొదటగా ఆలయంలో ఆలయ పూజారీ లింగాభిషేకం, అంలకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తుల చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అన్నధానం ద్వారా భక్తులకు దైవ ఆశీస్సులు లభిస్తాయని పుణ్యం కూడా వస్తుందని నమ్ముతున్నామన్నారు.కార్యక్రమంలో నోమన్నగారి వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, హనుమంతురెడ్డి, బగిలి గజేందర్‌రెడ్డి, నోమన్నగారి శంకర్‌రెడ్డి, మాధవరెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిలుకంటి వెంకటేశంతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్



ప్రజా స్ఫూర్తి ,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండి రూ 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపాసంహరించుకునేందుకు రూ 25 వేలు తన కార్యాలయం విద్యానగర్ లో తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని దిష్టిబొమ్మ దహనం

* **అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులు**
* **తోపులాటల నడుమ దిష్టిబొమ్మ దహనం చేసిన నాయకులు**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు సోమవారం దహనం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం బిజెపి ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి ఆధ్వర్యంలో మహేష్ దిష్టిబొమ్మ దహనానికి పూనుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు బిజెపి నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు, బిజెపి నాయకుల తోపులాట నడుమ బిజెపి నాయకులు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్‌లో బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచారని అనడాన్ని తీవ్రంగా ఖండిరచారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం, ధర్మం కోసం పాటు పడే ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, మహేశ్వరీ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, కరెడ్ల మల్లారెడ్డి, చిట్టినేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్, కస్తూరి కార్తీక్ రెడ్డి, కోల కృష్ణ, జనార్ధన్, ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, పద్మ, మీస శంకర్, పిరాళ్ల విజయ్, గున్నాల సాయి, తిరుపతి తదితరులున్నారు.



## విద్యార్థులకు భోజన పేట్లు, గ్లాసుల పంపిణీ

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ మల్లారపు కిరణ్ రెడ్డి తన తండ్రి మల్లారపు రాజమల్లారెడ్డి జ్ఞాపకార్థం అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులను సోమవారం అందజేశారు. మండల విద్యాధికారి రాజిరెడ్డి చేతుల మీదుగా వీటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, బాధవేణి అంజా గౌడ్, సిఆర్‌పి పరశురాములు తదితరులున్నారు.

## స్ఫూర్తి ప్రదాత శ్రీకాంత్ రెడ్డి

* **కాలనీ అభివృద్ధి కి కృషి చేస్తున్న భూదేవి హిల్స్ డి-2 అధ్యక్షులు:**



ప్రజాస్ఫూర్తి, జగద్గిరిగుట్ట :ఎంతో బాధ్యతాయుతంగా కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పనితీరు పట్ల భూదేవి హిల్స్ డి 2 బ్లాక్ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. కాలనిలో సిసి రోడ్డుకు మంజూరు చేయించి, సోమవారం రోడ్డు నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించిన తమ నాయకుడు శ్రీకాంత్ రెడ్డిని కాలనీవాసులు శాలువాతో సన్మానించారు.సుధీర్ఘ కాలంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా తమ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, నాయకులు పనిచేయడం అభినదనీయం అని పలువురు కాలనీవాసులు పేర్కొన్నారు.శ్రీకాంత్ రెడ్డికి తమ సహకారం ఎల్లప్పుడూ వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ కో-కన్వీనర్ కావలి చెన్నయ్య, తిరుమల్ రెడ్డి, శ్రీను నాయక్, , డాక్టర్ అంజన్న గౌడ్, రాము, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన కృష్ణవేణి విద్యార్థులు






చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: 26వ జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కృష్ణవేణి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ లోని సూరారం గ్రామంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో ఇంటర్నేషనల్ టైగర్ కుంగ్ ఫు ఆధ్వర్యంలో 26వ జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, పథకాలను గెలుచుకున్నారు. అండర్ 12విభాగంలో ఎల్ ధాన్యశ్రీ, జి నవీన్ జి నవీన్ లు బంగారు పథకాలు సాధించారు. 15మంది విద్యార్థులు వెండి, రజత పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుత్త కవిత గోపాల్ రెడ్డి పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి రమేష్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, కోచ్ వి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జై జవాన్ కాలనీలో 10 షటర్ల మరమ్మత్తు పనులకై విన్నపం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో జిహెచ్ఎంసికి చెందిన 10 కమర్షియల్ షటర్లు పాడై ఉన్న కారణంగా వాటిని తక్షణమే మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులను కోరుతూ సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ విన్నపం చేశారు. ఈ మేరకు కాప్రా సర్కిల్ 01 డిప్యూటీ కమిషనర్‌కు గగన్ కుమార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జిహెచ్ఎంసి స్వాధీనంలోకి వచ్చిన ఈ షటర్లను టెండర్ ద్వారా అక్షన్ చేయడానికి ముందు మరమ్మత్తులు చేయడం అత్యవసరం. సిమెంట్ ప్యాచ్ వర్కులు, ఎలక్ట్రికల్ రిపేర్, రంగుల పనులు పూర్తి చేసి, ఈ భవన సముదాయం ప్రభుత్వం ద్వారా ఆనాటి శాసనసభ్యుల నియోజకవర్గ అభివృద్ధి నిధులతో నిర్మించబడిందని బోర్డు ఏర్పాటు చేయాలి. ఇది ప్రస్తుత ప్రజా ప్రభుత్వ నమూనాకు తగిన చర్య అవుతుంది అని తెలిపారు. వాడుకదారుల భద్రత, పారిశుద్ధ్యం దృష్ట్యా కూడా ఈ మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని గగన్ కుమార్ డిప్యూటీ కమిషనర్‌ను అభ్యర్థించారు.

## విత్తన, మట్టి మొక్క గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి,విత్తనములు మొక్కలతో తయారైన గణపతిని పూజించాలని కె ఎన్ రాజశేఖర్, మన్ కీ బాత్, ప్రకృతి హరిత దీక్ష & గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకుడు, సింగరేణియన్, సోమవారం కొత్తగూడెం పట్టణంలో విత్తన, మట్టి మొక్క గణపతిని ప్రతిష్ఠించి ఆయన ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె ఎన్ రాజశేఖర్ మొక్కల రాజశేఖర్ మాట్లాడుతూ 2019 నుంచి విత్తన, మట్టి మొక్క గణపతులను పంపిణీ చేస్తున్నాం.విత్తన, మట్టి మొక్క గణపతి పూజ అనంతరం గణపతి వారిని నీటిలో నిమజ్జనం చేసిన తర్వాత విత్తనములు,మొక్కలు మీకు కావలసిన చోట నాటాలని,విత్తనములు మొక్కలు వృక్షాలుగా పెరుగుతాయి అని, ఇలా మనం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ నీ కాపాడుతూ గణేశ్ ఉత్సవాలను మరింత పవిత్రంగా జరుపుకోవచ్చు అన్నారు. గతంలో నేను ఈ విధంగా భక్తులకు ఇచ్చిన మొక్కలు పెరుగుతున్నాయి అని,అదేవిధంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా



ప్రతి ఇంటికి కనీసం ఒక విత్తన మట్టి మొక్క గణపతి ప్రతిష్టించాలనే సంకల్పం అవసరమని ఆయన హితవు పలికారు.మొక్కల రాజశేఖర్ తన ప్రకృతి హరిత దీక్ష ద్వారా ఇప్పటివరకు వేలాది మొక్కలను నాటడం, పర్యావరణ పరిరక్షణ అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఏడాది కూడా గణేశ్ ఉత్సవాల సందర్భంలో విత్తన, మట్టి మొక్క గణపతుల గురించి ప్రజల్లో విస్తృతంగా చేస్తున్నట్టు తెలిపారు.

## బీజేపీ బలోపేతానికి కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేయాలి

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేయాలని మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డిలు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, జిల్లా ఉపాధ్యక్షుడు శాగ చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, జంగయ్య గౌడ్, చినుకుని మల్లేశం, ఊడుగు వెంకటేశం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, రమణగోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు ,ఆలె చిరంజీవి, కాయితి రమేష్, దుర్గా కృష్ణ, యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్ గౌడ్, పొట్టబత్తిని



బాలరత్నం, నాటి మల్లేష్, పర్నే శ్రీనివాస్ రెడ్డి, పి శ్రీనివాస్ చారి, బర్మ నాగరాణి, నూనె మాధవి, దిండు భాస్కర్ గౌడ్, కట్ట కృష్ణ, మునగాల తిరుపతిరెడ్డి, వనం సత్యనారాయణ, బద్దం రవీందర్ గౌడ్, కొయ్యడ స్వామి గౌడ్, అల్మాస్ పేట గౌతమ్, బోయ సంజీవ, తంగేళ్ల వెంకటేశం, తాటి శ్రీనివాస్, మునుకుంట్ల వెంకటేశం గౌడ్, నూనె సహదేవ్, రాధారం సత్తయ్య, లగోని పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యం..

- **రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**
- **అన్నాసాగర్ దర్గాను దర్శించుకున్న మంత్రి**

అందోలు, ప్రజాస్ఫూర్తి: అన్నాసాగర్ హజ్రత్ సోఫి షాహ్ ముహమ్మద్ హుస్సేన్ శుత్తారి ఉల్ ఖాద్రి ఉర్సు ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం మంత్రి ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉరుసు ఉత్సవ నిర్వాహకులు మంత్రికి ఘనంగా స్వాగతం ఫలికారు. ఆహ్వానించారు. దర్గాలో చాదర్‌ను కప్పి చేశారు. కుల, మతాలలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ దర్గాకు వస్తారని, దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని నిర్వహకులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి దర్గా పీఠాదిపతి హజ్రత్ ఖలీల్ ఆశీస్సులు తీసుకున్నారు.ఆయన వెంట రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్



ఎం.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ వైస్ చైర్మన్ డెవిడ్, మాజీ కౌన్సిలర్‌లు ఎస్. సురేందర్‌గౌడ్, పి. ప్రవీణ్ కుమార్, పి.లక్ష్మణ్, చందర్, దుర్గేష్, శరత్‌బాబు, మాజీ ఎంపీటీసీ డీజీ.వెంకటేశం, మైనార్టీ నాయకులు అబ్బాస్ అలీ, ఖాలీద్, నజీర్, సోహేల్, చోటు ఖాన్, నాయకులు రాజశేఖర్, రవి, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ విద్యుత్ ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాస్ఫూర్తి, కాప్రా : రామంతాపూర్‌లో జరిగిన విషాదకర ఘటనలో ఆరుగురు యువకులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉస్మానియా యూనివర్సిటీలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చి ఆదుకోవాలి. వారు



కోలుకునే వరకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయం చేయాలి అని విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ కుటుంబాలకు తక్షణ సహాయం అందేలా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సహా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో స్క్రాప్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

* **రూ.30 లక్షల ఆస్తి నష్టం**





ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళ్తే.... ఆగస్టు 24వ తేదీ రాత్రి సుమారు 9.40 గంటల సమయంలో సాయి కృష్ణ నగర్‌లోని ఒక స్క్రాప్ గోడౌన్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఈ విషయం డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియడంతో కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని, వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది సుమారు ఆరు గంటల పాటు తీవ్రంగా శ్రమించి మంటలను ఆర్పివేశారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అయితే దాదాపు రూ.30 లక్షల విలువైన ఆస్తి మంటల్లో దగ్ధమైనట్లు అంచనా. తదుపరి దర్యాప్తులో గోడౌన్ యజమాని కొంతం అంజయ్య అని గుర్తించారు. ఈ ఘటనపై అంజయ్య కుమారుడు కె. ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు

## నిరుపేద కుటుంబానికి చెందిన భావన కృతి లాప్టాప్ అందజేసిన తడక రమేష్...



ప్రజా స్ఫూర్తి యాదాద్రి భువనగిరి జిల్లా : భువనగిరి పట్టణంలోనీ సిరికొండ భువనకృతి. తండ్రి. సిరికొండ కిరణ్ కుమార్ వారిదినిరుపేద కుటుంబం పదవ తరగతి వరకు గంజ్ హై స్కూల్ లో చదివి టాపర్ నిలిచింది. ఇంటర్మీడియట్ టైమ్స్ కాలేజీలో చదివి.1000/956. మార్కులు సాధించి కాలేజీకి మంచి పేరు తెచ్చింది. ఇప్పటివరకు చదువును కొనసాగించింది. తన పేదరికం వల్ల చదువును ఆపేయాలనుకున్నది . ఇట్టి విషయాన్ని భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి బిక్షపతి గారికి తెలిసింది. ఆ అమ్మాయిని పిలిపించి విషయాన్ని తెలుసుకొని అమ్మాయి చదువుకోవాలంటే నాకు ముఖ్యంగా ల్యాప్టాప్ అవసరం ఉన్నది అది కొనాలంటే మా దగ్గర ఆర్థిక ఇబ్బందికరంగా కారణంగా చదువు మానేయలనుకున్నాను. ఈ విషయాన్ని గమనించిన పట్టణ అధ్యక్షులు ఆలోచించేసి చేతనైన సహాయం చేయాలని ఉద్దేశంతో ఈ అమ్మాయికి న్యాయం చేయగలరని ఆలోచించి పేదల పెన్నిధి . నిరుపేదల ఆశాజ్యోతి తడక రమేష్ గారికి ఫోన్ చేసి విషయాన్ని వివరించారు. పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు తడక రమేష్ వెంటనే స్పందించి తన వంతు సాయంగా దాన గుణాన్ని నిరూపించుకొని లాప్టాప్ అందజేశారు ఈ విషయాన్ని సిరికొండ భువన కృతి నా చదువుకు సహకరిస్తున్న తడక రమేష్ గారికి నన్ను అర్థం చేసుకున్న పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిబిఆర్ లక్ష్మణ్. కొంగరి రవీందర్ సార్. అమృతం ఆంజనేయులు బింగి రాములు. వంగరి లక్ష్మీనారాయణ. అమృతం సోమయ్య. ఎలిమినేటీ కుమార్. పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 6వ తేదీన గూడెంలో గణేష్ నిమజ్జనం ఉత్సవం

* **గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : ప్రతి ఏడాది నిర్వహించే వినాయక ఉత్సవాలు ఈనెల 27వ తేదీన ప్రారంభమై వచ్చేనెల 6వ తేదీన నిమజ్జన ఉత్సవంతో ముగుస్తాయని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు తెలిపారు. సోమవారం పట్టణంలోని భజన మందిరం సమీపంలో ఉన్న వివేకానంద హై స్కూల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని, 50 ఏళ్లుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతున్నాయని ఈ ఏడాది కూడా ఆ స్థాయిలోనే నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిందని వివరించారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం హర్షించదగిన పరిణామంగా అభివర్ణించారు. అదేవిధంగా పోలీస్ శాఖ కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించి మైక్ పెర్మిషన్‌కు సంబంధించిన రూ 1500 అనుమతులను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, విచ్చలవిడిగా కనెక్షన్లు ఇవ్వకుండా మండపాల నిర్వహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు, స్థానికులకు, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మండపాలు నిర్మించుకోవాలని, విజ్ఞప్తి చేశారు. గణేష్ నిమజ్జనం రోజున విగ్రహాలతో క్రమశిక్షణగా ప్రకాశం స్టేడియం కు సాయంత్రం 4 గం.లకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రగా సూపర్ బజార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకోవాలని చెప్పారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ యువత భక్తి భావంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు. గణేష్ మండపాలకు బ్యానర్లు, జెండాలు, పూజా ద్రవ్యాలు ఉచితంగా పంపిణీ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొదమ సింహం పాండురంగాచార్యులు, పలివేల సాంబశివరావు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు మెరుగు చింటేశ్వరరావు, కోశాధికారి వందనపు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ, కొల్లు పద్మ, సాగర్, సందీప్, పులిగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## అరుదైన స్విమ్మర్లను అభినందించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మహబూబ్నగర్ జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన స్విమ్మర్లు క్వీని విక్టోరియా గంధం, స్టిఫెన్ కుమార్ గంధం లను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అభినందించారు.తల్లి కొడుకులైన ఈ ఇద్దరూ తమ ప్రతిభతో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. ఆసియా గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడం, ఇంగ్లీష్ చానల్ను ఈదిన తొలి తెలుగు మహిళగా క్వీని విక్టోరియా చరిత్ర సృష్టించారు. రామసేతును విజయవంతంగా ఈదడం వంటి అరుదైన విజయాలను సొంతం చేసుకున్నారు. తల్లి తనయులు తమ స్విమ్మింగ్ ప్రతిభతో దేశానికి పేరు తెచ్చారు.త్వరలో వీరు అమెరికాలోని కాథలినా చానెల్ ను ఈదేందుకు సిద్ధమవుతున్నారు. ఈ యాత్ర కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం స్పష్టం చేశారు. ఇటువంటి ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడం తమ బాధ్యత... త్వరలోనే ముఖ్యమంత్రికి నివేదించి తగిన ఆర్థిక సాయం, ప్రోత్సాహం అందజేస్తాం అని ప్రీతం హామీ ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న వీరిని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరిని గౌరవించి ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు క్వీని విక్టోరియా గంధం, స్టిఫెన్ కుమార్ గంధం. ప్రపంచ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు సాధించి పెడతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రదానకార్యదర్శి అచ్యుత్ రమేష్ బాబు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు పత్తి కుమార్ లు పాల్గొన్నారు

## 31లోపు పెండింగ్ కమిషన్ విడుదల చేయాలి

* **జిల్లా కలెక్టర్‌కి ఆర్డీఓకి రేషన్ డీలర్లు వినతి..**



ప్రజా స్ఫూర్తి ,నల్లగొండ :జిల్లా వ్యాప్తంగా ఐదు నెలలుగా రేషన్ కమిషన్ అందక ఇబ్బందులు పడుతున్న జిల్లాలోని పట్టణ గ్రామీణ రేషన్ డీలర్లు సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల సంఘం కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, రూ.300 కమిషన్ ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు గౌరవ వేతనం అమలు కాలేదు. అలాగే ఐదు నెలలుగా కమిషన్ పెండింగ్‌లో ఉంది. ఈ నెల 31లోపు పెండింగ్ కమిషన్ విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని ఈనెల 31లోపు కమిషన్ అందించకపోతే మళ్లీ ఆందోళన చేపడతాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు సత్తి రెడ్డి నకిరేకల్ ఐ ఎం జి పాయింట్ అధ్యక్షులు జాఫర్ నల్లగొండ పట్టణ మరియు గ్రామీణ రేషన్ డీలర్లు సముద్రాల యాదయ్య ఆఫీస్,జావేద్, కొడదల యాదయ్య, కొంగరి శీను, సత్యనారాయణ,అశోక్ రెడ్డి, దుర్గా, పద్మ,సంధ్య జిల్లా రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## 30న జరిగే అసెస్మెంట్ క్యాంపునకు దివ్యాంగ విద్యార్థులు హాజరు కావాలి

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల మంజూరుకోసం ఈనెల 30వ తేదీన నిర్వహించే అసెస్మెంట్ క్యాంప్‌నకు దివ్యాంగ విద్యార్థులు హాజరు కావాలని మండల విద్యాశాఖాధికారి దయాల్ సూచించారు. జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ కార్పొరేషన్ (అలింకో) సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆనందఖని జెడ్పీహెచ్ఎస్ ఆడిటోరియం మీటింగ్ హాల్‌లో జరిగే కార్యక్రమానికి కొత్తగూడెం మండలంలో గల దివ్యాంగ విద్యార్థులు, బడిబయట ఉన్న దివ్యాంగ పిల్లలు హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. వినికిడి లోపం గల వారికి బీటీఈ డిజిటల్ హియరింగ్ ఎయిడ్, వికలాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్, సిపి చైర్, రోలేటర్, క్రట్చెస్, దృష్టిలోపం గల వారికి బ్లైండ్ స్టిక్ బ్రెయిలీ కిట్, డైసీ ప్లేయర్, మానసిక విద్యారులకు మల్టీ సెన్సరీ ఇంక్లుసివ్ ఎడ్యుకేట్ డెవలప్మెంట్ కిట్ ఇవ్వనున్నట్లు వివరించారు. దివ్యాంగ విద్యార్థులు యుడిఐడి, ఆధార్ కార్డు , రేషన్ కార్డు, సదరం, ఇంకమ్ ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు శ్రీరామ్, భవిత సెంటర్, 8247389185ను సంప్రదించాలని కోరారు.




## ప్రజావాణి లో అధికారులు లేకపోవడం ప్రజలకు ఏమి ఉపయోగం

* **మాజీ కార్పొరేటర్ జీ.సురేష్ రెడ్డి**

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : ప్రజావాణి లో అన్ని శాఖల అధికారులు లేకపోవడం వల్ల ప్రజలకు ఏమి ఉపయోగం అని మాజీ కార్పొరేటర్ జీ.సురేష్ రెడ్డి అధికారుల తీరుపైఅగ్రహించారు. ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమం అంటే ప్రజల సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ఒక వేదిక అని, కానీ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేయజేసినా సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు ఎందుకు తీసుకోకవడం లేదని అధికారులను నిలదీశారు. అధికారుల అలసత్వం వల్ల ప్రజావాణి కి విలువ లేకుండా పోతుంది అని అన్నారు.ఈ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కక్షసాధింపులకు దిగుతుందని దుయ్యాభట్టారు.తాను ఒక ప్రజాప్రతినిది గా సూరారం కాలనీలో రాం లీలా మైదానం వద్ద గల చాచా నెహ్రు పార్కుకబ్జా కాకుండా చూడాలని ఇచ్చిన వినతిపత్రం పై ఇప్పటి వరకు స్పందన లేదని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి పార్కు కబ్జా కాకుండా చూడాలని సూచించారు లేకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, ఆర్జీకె అధ్యక్షులు శివాగౌడ్, విజయ్, నరేందర్ రెడ్డి, విట్టల్ రెడ్డి , వివిధ కాలనీల నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గంలో పలువురిని పరామర్శించిన హరిప్రియ నాయక్



ప్రజాస్ఫూర్తి ,ఇల్లందు: పట్టణంలోని 21వార్డు నివాసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్ది మల్లేష్, ఇటీవల పాము కాటుకు గురై చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గిన్నారపు రాజేష్ అమ్మగారి కంటి ఆపరేషన్ అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారి ఇంటికి ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ వెళ్లి ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ సభ్యులు సిలివేరి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్ , ఇల్లందు పట్టణ సీనియర్ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఘాజీ , మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, యువజన నాయకులు, హరి ప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, సత్తా లహరికృష్ణ, చాంద్ పాషా, కొంటూ రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాలపై కోఆర్డినేషన్ మీటింగ్

ప్రజాస్ఫూర్తి, కాప్రా : కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ సోమవారం అనుపురం ఫంక్షన్ హాల్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులతో ప్రత్యేక కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సి.ఐ ఎల్.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలి. గణేష్ మండపాల వద్ద భద్రత, ట్రాఫిక్, శానిటేషన్ వంటి అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి ఇవ్వబడదు. రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యం రాకుండా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉత్సవాలు జరపాలి" అని సూచించారు.డి.ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లు, అలంకరణల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఏ చిన్న ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి" అన్నారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ రాజు మాట్లాడుతూ "నిమజ్జనాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా అందరూ పోలీసులు ఇచ్చే మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి. నిర్వాహకులు ముందుగా సమాచారమివ్వడం ద్వారా మరింత సులభతరం అవుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, సతీష్, విజయ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మండపాల నిర్వాహకులు, వివిధ కాలనీల ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7న హైద్రాబాద్ లో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణిలో సుమారు 32,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెరుగుదల, చట్టబద్ధహక్కులు,లాభాల వాటలో 15% చెల్లించాలని తదితర సమస్యలపై సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ సదస్సు కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దీన్, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్, మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలు అమలు చేయాలని,202425 సంవత్సరపు వార్షిక లాభాల్లో పదిహేను శాతం బోనస్ కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై సెప్టెంబర్ 7న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ రాష్ట్ర సదస్సుకు ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ అపర్ణ(ఢిల్లీ) కామ్రేడ్ బాలన్ ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకులు( కర్ణాటక హైకోర్టు న్యాయవాది, ఐఎఫ్టియు జాతీయ ప్రధానకార్యదర్శి టి. శ్రీనివాస్,ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ సదస్సులో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు. తీ శరత్. అవినాష్. శ్రీనివాస్. వెంకటేశ్వర్లు. అశోక్. నరేష్. సర్వీస్. రామన్న. సదానందం. తదితరులు పాల్గొన్నారు.

## 26న కొత్తగూడెం మండల స్థాయి క్రీడలు

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మండల స్థాయి క్రీడలు ఆగస్టు 26వ తేదీ మంగళవారం శ్రీరామచంద్ర మెయిన్ హైస్కూల్, కూలిలైన్‌లో నిర్వహించబడనున్నాయని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ తెలిపారు. ఎస్.జి.ఎఫ్. క్రీడల నిర్వహణకు సంబంధించి పీడీలు, పీఈటీలతో ఆయన సోమవారం సమావేశం నిర్వహించి సన్నాహక కార్యాచరణను సిద్ధం చేశారు. కబడ్డీ, వాలీబాల్ ,ఖోఖో, 100 మీటర్ల పరుగులు,200 మీటర్ల పరుగులు,షాట్‌పుట్ ఈ క్రీడలలో ఎంపికలు జరగనున్నాయి.

**విద్యార్థులకు సూచనలు**

పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎంపికై, 26వ తేదీ ఉదయం 9 గంటలకు రామచంద్ర హైస్కూల్‌లో రిపోర్ట్ చేయాలని ఎంఈఓ సూచించారు. క్రీడల ఆర్గనైజింగ్ కమిటీలో ధర్మమ్మ, మంజుల, వసంత, సరిత, లావణ్య, సంజీవ్ కుమార్, షరీఫ్, సుధాకర్ సభ్యులుగా వ్యవహరిస్తారు.



# నాందేడ్ హైవేపై అండర్‌పాస్‌లు, బ్రిడ్జిల నిర్మాణం...

- **ప్రమాదాలు నిలువరించేందుకు చర్యలు..**
- **రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**
- **హైవే అధికారులతో కలిసి రహదారిని పరిశీలించిన మంత్రి**

అందోలు, ప్రజాస్ఫూర్తి:
నాందేడ్‌అకోలా జాతీయ రహదారిపై ప్రమాదాలు నిలువరించేందుకు అవసరమైన ఐదు చోట్ల అండర్ పాస్ నిర్మాణాలతో పాటు బ్రిడ్జిలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు.సోమవారం శివ్వంపేట నుంచి డాకూరు వరకు రోడ్డును మంత్రి హైవే అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. జాతీయ రహదారిపై వంతెనలు, అండర్ పాస్ లు లేక తరుచూగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అవసరమైన చోట్లలో అండర్ పాస్‌లు, బ్రిడ్జిలు నిర్మించాలని స్థానికుల నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు మంత్రి దామోదర్ నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు ఓకే చెప్పడంతో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. చౌటకూర్ మండలంలోని శివ్వంపేట నుంచి మొదలుకొని టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి వరకు రహదారిని పరిశీలించారు. శివ్వంపేట, తాడ్ దాన్‌పల్లి చౌర స్తా, అల్మాయిపేట, డాకూర్, బొడ్మట్‌పల్లి గ్రామాల జాతీయ రహదారిపై తరుచూగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ స్థలాల్లోనే అండర్ పాస్‌లు, వంతెనలను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్ అధికారులకు మంత్రి వివరించారు.

**డాకూర్ బ్రిడ్జి వద్ద అండర్ పాస్:**
అందోలు మండలంలోని డాకూర్ వద్ద 161 జాతీయ రహదారిపై అండర్ పాస్ ఏర్పాటుకు సంబంధించి నేషనల్ హైవే అథారిటీ అధికారులు సానుకూలంగా స్పందించారు. డాకూర్ బ్రిడ్జివద్ద అండర్ పాస్ లేక పోవడంతో అటువైపుగా వెళ్లే ఆయా గ్రామాల ప్రజలు సర్వీస్ రోడ్డుపైనే




ప్రయాణించాల్సి వస్తుంది. తెలియని వారు సంగుపేట బ్రిడ్జిపైనుంచి వెళితే మధ్యలో యూటర్న్, అండర్ పాస్‌లు లేకపోవడంతో, సుమారుగా 6 కిలో మీటర్లు ముందుకు వెళ్లి, తిరిగి 6 కిలో మీటర్లు మొత్తంగా 12 కిలో మీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి హైవే అధికారులకు వివరించారు. డాకూర్ బ్రిడ్జి సమీపంలో 500 మీటర్ల దూరంలో హైవే పైకి వెళ్లేందుకు, దిగేందుకు అండర్ పాస్ ఏర్పాటు చేయాలని మంత్రి హైవే అధికారులకు వివరించారు. దీంతో హైవే అధికారులు సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట ఆర్‌డివో పాండు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, డీఎస్‌పీ సత్తయ్య, తహశీల్దార్ మధుకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హనుమండ్లులు, ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ (టెక్నికల్) బోడ దేవిలాల్, ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ (ఓ & ఎం) మహేశ్, సైట్ ఇంజనీర్ కిరణ్, ఇతర ఉన్నతాధికారులు మంత్రి వెంట ఉన్నారు.

## మట్టి వినాయకులను వినియోగించి ప్రకృతిని కాపాడాలి

* **వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : మట్టి వినాయకులను వినియోగించి ప్రకృతిని కాపాడాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లోని బాగ్ అమీర్ వార్డ్ కార్యాలయం నందు మట్టి వినాయక విగ్రహాలను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణ హితంగా గణేశ్ నవరాత్రులను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, కుమార్ ,తీగల కృష్ణారావు, ఎంజాల యాదగిరి, మురళీమోహన్, జగదీష్ గౌడ్, రవీందర్రావు,సంతోష్, హరీష్, పాల్గొన్నారు.

## శ్రీశైల భ్రమరాంబదేవికి 3 బంగారు హారాలు బహూకరించిన భక్తుడు




శ్రీశైలం: శ్రీశైలం భ్రమరాంబదేవికి నెల్లూరుకు చెందిన భక్తుడు వెంకటసాయి బంగారు హారాలు బహూకరించారు. ముత్యాలు, కెంపులు, ఆకుపచ్చ రాయితో కూడిన 3 హారాలను అమ్మవారి కోసం చేయించారు. వీటి బరువు 232 గ్రాములు. ఈ హారాలను ఆలయ ఈవోకు వెంకటసాయి తన కుటుంబంతో కలిసి అందజేశారు.

## ఏపీ హైకోర్టుకు ముగ్గురు జడ్జిలు బదిలీ



సుప్రీంకోర్టు కొలీజియం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల హైకోర్టులకు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ సిఫారసు చేసింది. దీంతో ఏపీ హైకోర్టుకు ముగ్గురు జడ్జిలు బదిలీ అయ్యారు. గుజరాత్, అలహాబాద్,కోల్ కతా హైకోర్టు జడ్జిలను సుప్రీంకోర్టు కొలీజియం రాష్ట్రానికి సిఫారసు చేసింది. దీంతో జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్‌తో పాటు జస్టిస్ డి.రమేశ్, జస్టిస్ సుబేందు సమంత అమరావతిలోని హైకోర్టుకు బదిలీ అయ్యారు. దీంతో ఈ ముగ్గురు న్యాయమూర్తులు రేపో, ఎల్లుండో బాధ్యతలు తీసుకోనున్నారు.

## కొన్ని ఛానళ్లు నాపై దుష్ప్రచారం చేస్తున్నాయి

**: మంత్రి సంధ్యారాణి**

అమరావతి: కొన్ని ఛానళ్లు తనపై దుష్ప్రచారం చేస్తున్నాయని ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మండిపడ్డారు. తన ఎదుగుదలకు ఓర్వలేక అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఆధారాలు చూపించలేకపోతే 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.




## ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించండి...

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. జిల్లాలోని 21 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి తరగతుల ప్రారంభించడానికి ప్రభుత్వము నుండి అనుమతి వచ్చిన సందర్భంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఈ 21 పాఠశాలల పరిధిలోని నాలుగు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీ ప్రైమరీ తరగతులలో జరిపించడానికి మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ పిల్లలకు కావలసిన యూనిఫామ్, పుస్తకాలు, క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు. ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య సహాయం కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పిల్లలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రతి పాఠశాలలో కనీసం 20 మంది పిల్లలు ఉండేటట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసి పిల్లలను ఒక పండగ వాతావరణం లో పాఠశాలల్లో చేర్పించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లేనినా, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమం సంఘం సభ్యులు పాటుపడాలి

* **బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : కాలనీ అభివృద్ధిలో సంక్షేమం సంఘం సభ్యులు పాటుపడాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.క్రిష్ణ కుమార్ గౌడ్, నూతన సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బ్యాంక్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, వారి కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మౌలిక వసతులను కల్పనలో బ్యాంక్ కాలనీతో పాటు జీడిమెట్ల డివిజన్లోని ఇతర కాలనీలలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేపట్టామన్నారు. సంక్షేమం సంఘం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పని చేసినప్పుడే



కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉంటే పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానన్నారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు బి.సర్వేశ్వర్ రావు, జి.జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు జీ.మల్లేష్, పీ.ఎస్.రమేష్, జనరల్ సెక్రటరీ ఆర్. క్రిష్ణ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రటరీ వై.శ్రీనివాస్ రావు, పి.వెంకట్ రెడ్డి, కోశాధికారి పి.శ్రీనివాస్, నిర్వాహకులు పి.బసంత్, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ జి.శ్రీధర్, ఎ.పెంటయ్య, ఆర్.బాలయ్య, సి.సురేష్, ఆర్. ఎస్.రాజేశ్వర్ రెడ్డి, కె.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూం సముదాయంలో నీటి వసతి కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలి

* **అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి**

మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి ) : డబుల్ బెడ్ రూం సముదాయంలో సరిపడ నీటి వసతి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని మురహరపల్లి గ్రామంలోని రెండు పడకల గదుల(అపార్ట్మెంట్) సముదాయాలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటిస్తూ వారి యొక్క సమస్యలు ఎమైనా ఉన్నాయా అని అడుగా, ప్రహారిగోడ నిర్మించాలని కలెక్టర్కు విన్నవించగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ప్రహారి గోడ నిర్మాణానికి అయ్యే కావల్సిన నివేదికలు వెంటనే సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదుల నివాస ప్రాంతంలో మౌళిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఫారెస్టు అనుమతులలో కొంత జాప్యం జరుగుతున్నందున , పరిపాలన అనుమతులకై ఉన్నత అధికారులతో సంప్రదించి , సత్వరమే పరిష్కరించాలని అటవీ, మిషన్ భగీరథ అధికారులకు ఆదేశించారు. కరెంట్ తో పాటు ఇంకా ఏమైనా మిగిలిఉంటే అట్టి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అలాగే అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా రాంపల్లి సమీపంలో నిర్మించిన రెండు పడక గదులను సందర్శించి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రమణమూర్తి, శామీర్‌పేట తహశీల్దార్ యాదగిరి రెడ్డి, అటవీ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం



బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు భూగర్భ పంపును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయానికి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా భూగర్భ పంపును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ముఖద్వారమును వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు , సీనియర్ నాయకులు బాబు గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ కుమార్, సభ్యులు రవీంద్ర చారి, జయశ్రీ, వెంకటేష్ గౌడ్, కిరణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరాగౌడ్, పాపిరెడ్డి, అజమ్, మద్ది శీను, త్రివేణి, నాగరాజు, ప్రభాకర్, హనుమంత్, నేతి శంకర్ గుప్తా, పార్శి ప్రకాష్ గుప్తా, తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగురి ప్రవీణ్ గుప్తా, రమేష్ గుప్తా, సతీష్ బాబు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదు




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : పెన్షన్ లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. కూకట్ పల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సన్నాహక సభ చేయూత పెన్షన్ దార్ల సన్నాహక సభను మూసాపేటలో నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ 6000 వేలకు పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్లన్నీ 4000 వేలకు పెంచాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెన్షన్ లేదని అన్నారు ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు , ప్రతిపక్ష నేత కేసిఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు , అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని అన్నారు.తాను గుడిసెలో పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు.సెప్టెంబర్ 9 న హైదరాబాద్ లో జరిగే వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సభకు కూకట్ పల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల నుండి పెన్షన్ దారులు పెద్ద ఎత్తున కదలి వచ్చారు.ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ నాయకులూ అందే రాంబాబు , జాతీయ దండోరా కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ , జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ , జాతీయ నాయకులూ కేశాపగా రాంచందర్ మాదిగ , జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ , నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యపాగ శ్రీనివాస్ మాదిగ , ఇంచార్జ్ ముంద్రాతి అరుణ్ మాదిగ , విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్ , వెంకటస్వామి , ఆనంద్, హనుమాన్ సింగ్ , రసమల్ల యాదగిరి , సిల్వేరు శ్రీనివాస్ , డోలక్ నర్సింగ్ రావు ,శేషి వర్ధన్ ,జగదీశ్ , ఆనంద్ ,సాయి , దుర్గరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు..

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



**ముంబై:** భారత స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలున్నాయి. ఐటీ స్టాక్స్‌లో భారీ కొనుగోళ్లు జరిగాయి. దాంతో మార్కెట్లు వారంలో తొలిరోజు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,501.06 వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,364.86 పాయింట్ల కనిష్టాన్ని చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,799.06 పాయింట్ల గరిష్టానికి పెరిగింది. చివరకు 329.05 పాయింట్లు పెరిగి.. 81,635.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 97.65 పాయింట్లు పెరిగి 24,967.75 వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, మారుతి, టైటాన్ లాభపడ్డాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఆసియన్ పెయింట్స్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రంగాల వారీగా చూస్తే.. ఐటీ ఇండెక్స్ 2.3శాతం పెరిగింది. రియాలిటీ ఇండెక్స్ 0.7శాతం వృద్ధిని నమోదు చేసింది. మెటల్ ఇండెక్స్ 0.6శాతం పెరిగాయి.

ఆసియా మార్కెట్లలో, దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ సానుకూల లాభాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ట్రేడవుతున్నాయి. శుక్రవారం యూఎస్ మార్కెట్లు బాగా పెరిగాయి. సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు, యూఎస్‌లో వడ్డీ రేటు తగ్గుతుందనే అంచనాలు దేశీయ మార్కెట్లో ఆశావాదం నెలకొందని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ పరిశోధనా అధిపతి వినోద్ నాయర్ పేర్కొన్నారు.

## బ్యాంకుల క్రెడిట్‌ను పెంచుతాం

### ఆర్‌బీఐ సంజయ్ మల్హోత్రా



**న్యూఢిల్లీ:** భారతదేశ విదేశీక మారక ద్రవ్య నిల్వలు బలంగా ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. నెలలు వస్తువులను ఎగుమతి చేసేందుకు ఈ నిల్వలు సరిపోతాయన్నారు. ఆర్థిక వ్యవస్థకు ఇవి రక్షణగా ఉన్నాయని తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఆగస్టు 25, 26 తేదీల్లో ముంబయిలోని నారిమన్ పాయింట్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో వార్షిక బ్యాంకింగ్ సమావేశం ఏర్పాటు చేశాయి. ఈ సదస్సులో ఆయన ఆర్‌బీఐ గవర్నర్ పాల్గొని మాట్లాడారు. సెంట్రల్ బ్యాంకు నియమాలు, నిబంధనలను సమీక్షించేందుకు రెగ్యులేటరీ రివ్యూ సెల్‌ను ఏర్పాటుపై మాట్లాడుతూ ప్రతిపాదిత సెల్ ప్రతి ఐదు-ఏడు సంవత్సరాలకోసారి అన్ని నిబంధనలను సమీక్షిస్తుందన్నారు.

ధరల్లో స్థిరత్వం, ఆర్థిక వృద్ధి లక్ష్యంతో సెంట్రల్ బ్యాంకు ద్రవ్య విధానాన్ని కొనసాగుతుందన్నారు. ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడం కొనసాగిస్తామని.. ఇదే తమ ప్రాథమిక లక్ష్యమన్నారు. బ్యాంకు క్రెడిట్‌ను పెంచే చర్యలను ఆర్‌బీఐ పరిశీలిస్తోందన్నారు. నియంత్రిత సంస్థలు కస్టమర్ల ప్రయోజనం కోసం టెక్నాలజీలో పెట్టుబడి పెట్టాలని ఆర్‌బీఐ ఆశిస్తుందన్నారు. ప్రపంచంలో అస్థిరంగా మారిన ఆర్థిక వాతావరణంపై స్పందిస్తూ.. మనం దాన్ని దాటి సరిహద్దులను విస్తరించాల్సి ఉందన్నారు. బ్యాంకులు, కంపెనీలు కలిసి వచ్చి పెట్టుబడులు పెంచాలని కోరారు. దేశం అస్థిర ప్రపంచ ఆర్థిక వాతావరణం గుండా వెళుతోందన్నారు. అభివృద్ధి చెందుతున్న రంగాలతో సహా బ్యాంకు రుణాలను విస్తరించడానికి వంటి చర్యలను ఆర్‌బీఐ పరిశీలిస్తోందన్నారు.

భారతదేశ ఆర్థిక మధ్యవర్తిత్వం, సామర్థ్యం, ప్రభావాన్ని మెరుగుపరచడానికి నియంత్రిత సంస్థలతో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని, ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చూసుకోవాలని మల్హోత్రా పేర్కొన్నారు. వృద్ధి లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ధర స్థిరత్వం, ప్రాథమిక లక్ష్యంతో రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని కొనసాగిస్తుందన్నారు. మనం ఇప్పుడు ఒక కీలక దశలో ఉన్నామని.. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అస్థిర ప్రపంచ ఆర్థిక వాతావరణాన్ని ఎదుర్కొంటున్నామని.. వృద్ధి సరిహద్దులను మనం అధిగమించాలన్నారు. సవాళ్లను ఎదుర్కోవడానికి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నాలను పెంచాలన్నారు. ఏఐ, ఎంఎల్‌తో సహా కేంద్ర బ్యాంకులు సాంకేతికతను స్వీకరించడం కొనసాగిస్తాయని.. అన్ని నియంత్రిత సంస్థలు తమ, వారి క్లయింట్ల ప్రయోజనం కోసం ఈ టెక్నాలజీరంగంలో పెట్టుబడులు పెడుతారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## నవరాత్రులకు ముందే..
## అమల్లోకి కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులు..!




**న్యూఢిల్లీ:** జీఎస్టీ సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జీఎస్టీలోని అత్యధిక పన్ను శ్లాబుల తొలగింపునకు ప్రతిపాదించింది. వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం ఇటీవలే అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ కొత్త పన్ను రేట్లు నవరాత్రికి ముందే అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తాజా సమాచారం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబర్ 22 నాటికి కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులను అమలు చేస్తుందని ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను రెండింటి తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఏర్పాటైన మంత్రుల బృందం అనుమతినిచ్చింది. దీంతో 12, 28 శాతం స్లాబులను ఎత్తివేసి కేవలం 5, 18 శాతం స్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఈ స్లాబుల కుదింపుపై వచ్చే నెల అంటే సెప్టెంబర్ 3 నుంచి 4 వరకు రెండు రోజులపాటు జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కాబోతున్నది. ఈ సమావేశం తర్వాత కొత్త రేట్ల అమలుపై నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి
# తప్పుకున్న డ్రీమ్11

## ధ్రువీకరించిన బీసీసీఐ..!






**న్యూఢిల్లీ:** టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 తప్పుకుంది. బీసీసీఐతో జరిగిన రూ.358కోట్ల ఒప్పందం నుంచి గడువుకు ముందు అర్ధాంతరంగా డ్రీమ్11 రద్దు చేసుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఒప్పందం నుంచి వైదొలగాలని ఫాంటరీ స్పోర్ట్స్ కంపెనీ నిర్ణయించుకుంది. బీసీసీఐతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్ 2025 ఆమోదం నేపథ్యంలో ఒప్పందం ముగిసిందన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థతో బీసీసీఐకి ఒప్పందం ఉండదన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల డ్రీమ్ 11 ప్రతినిధులు బీసీసీఐ కార్యాలయానికి చేరుకొని టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా ఇకపై కొనసాగలేమని సీఈవో హేమంగ్ అమీన్ అధికారికంగా బీసీసీఐకి వెల్లడించారు.

ఒప్పందం రద్దయిన నేపథ్యంలో రాబోయే ఆసియా కప్‌లో భారత జట్టు డ్రీమ్ 11 లోగో లేకుండానే మైదానంలోకి దిగబోతున్నది. బీసీసీఐ త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ జారీ చేసే అవకాశం ఉంది. బైజు స్థానంలో 2023లో బీసీసీఐ స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్ ఒప్పందం విలువను రూ..358 కోట్లుగా నిర్ణయించారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలిగింది. ఈ నిర్ణయం భారతదేశంలో క్రికెట్ నియంత్రణ మండలిపై మాత్రమే కాకుండా క్రీడా ప్రపంచంపై ప్రభావం కనిపించనున్నది. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు స్పాన్సర్‌గా ఉంది. డ్రీమ్ 11కు పలువురు క్రికెటర్లు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారు. ఇందులో మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి అగ్ర క్రికెటర్లు ఈ జాబితాలో ఉన్నారు. 2020లో భారత్-చైనా మధ్య ఉద్రిక్తతల సమయంలో వీవో ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను వదులుకున్న సమయంలో డ్రీమ్11 కొంతకాలం టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. తాజాగా డ్రీమ్11 అకస్మాత్తుగా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడం బీసీసీఐకి ఇబ్బందికరంగా మారింది. కొత్త స్పాన్సర్‌ను వెతికిపట్టుకోవడం సవాల్‌గా మారింది. అయితే, దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక లీగ్‌లు, ఆటగాళ్లపై కనిపించనున్నది.

ఆసియా కప్ ఈ ఏడాది సెప్టెంబర్ రెండోవారం చివరలో మొదలుకానున్నది. దాంతో బీసీసీఐకి స్పాన్సర్స్‌ను తక్కువ సమయంలో వెతకాల్సి ఉంది. ప్రస్తుతానికి ఆటగాళ్ల జెర్సీలపై లోగో కనిపించదు. ఇది బ్రాండ్ విలువ, ఆదాయం రెండింటిని ప్రభావితం చేయనున్నది. 2020లో వివో వైదొలిగిన తర్వాత డ్రీమ్-11 ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌గా వ్యవహరించిన సమయంలో ఇదే పరిస్థితి నెలకొంది. డ్రీమ్ 11 ఈ కంపెనీ అనేక ఐపీఎల్ ఫ్రాంచైజీలకు, అనేక మంది స్టార్ ఆటగాళ్లకు స్పాన్సర్‌గా ఉంది. కరేబియన్ ప్రీమియర్ లీగ్ (%జూూ%) భాగస్వామి. అదే సమయంలో న్యూజిలాండ్ దేశీయ లీగ్ 'సూపర్ స్మాష్' టైటిల్ స్పాన్సర్ కూడా. ఈ చిన్న టోర్నమెంట్‌లకు ఐపీఎల్ తరహాలో బలమైన ఆర్థిక మద్దతు లేదు. ఈ క్రమంలో డ్రీమ్11 ఒప్పందాలను రద్దు చేసుకున్న నేపథ్యంలో ఆయా జట్లు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకునే అవకాశాలున్నాయి.

ప్రస్తుతం ఆసియా కప్ టోర్నీకి సమయం దగ్గరపడుతున్నది. క్రికెట్ వాణిజ్య ప్రపంచంలో ఆర్థిక బలం, బ్రాండ్ విలువ రెండింటికీ స్పాన్సర్ ఉనికి కీలకమైంది. 2023లో బైజు స్థానంలో బీసీసీఐకి ప్రధాన స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్‌షిప్ ఒప్పందం ధర దాదాపు రూ.358 కోట్లు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం దేశంలోని పెద్ద కార్పొరేట్ సంస్థలు, ఫిన్‌టెక్ కంపెనీలు ఉండగా.. స్పాన్సర్‌గా ఎవరు ముందుకు వస్తారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. టాటా, రిలయన్స్, అదానీ వంటి కంపెనీలు, జెరోధా, గ్రో వంటి కొత్త తరం ఫిన్ టెక్ కంపెనీలు పోటీపడే అవకాశాలున్నాయి. అయితే, సమయం లేకపోవడంతో, ఆచరణాత్మక ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని బీసీసీఐ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# వీడ్కోలుపై యూటర్న్

## వరల్డ్ కప్ క్యాంప్‌లో మాజీ కెప్టెన్..!



**దక్షిణాఫ్రికా:** అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడం.. ఆ తర్వాత కొద్ది రోజులకే యూటర్న్ తీసుకుంటున్నారు కొందరు. దేశం కోసమని.. తొందరపడి రిటైర్మెంట్ ఇచ్చామని కారణాలు చెబుతూ మళ్లీ మైదానంలోకి దిగుతున్నారు. తాజాగా దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డేన్‌వాన్ నీకెర్క్ సైతం వీడ్కోలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఈమధ్యే దేశవాళీ క్రికెట్‌తో పునరాగమనం చేసిన 32 ఏళ్లున్న నీకెర్క్ వరల్డ్ కప్ సన్నాహక క్యాంప్‌లో చోటు దక్కించుకుందీ ఆల్‌రౌండర్.

రెండేళ్ల క్రితం నీకెర్క్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు లభించలేదనే కోపంతో ఆటకు అల్విదా చెప్పేసిందామె. అయితే.. ఫిట్‌నెస్ నిరూపించుకోలేకనే ఆమె ఎంపికవ్వలేదు. ఈ విషయాన్ని అంగీకరించిన నీకెర్క్ ఇప్పుడు వన్డే వరల్డ్ కప్ సమీపిస్తున్న వేళ యూటర్న్ తీసుకొంది. 'వీడ్కోలు వెనక్కి తీసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. వస్తూ వస్తూనే వరల్డ్ కప్ సన్నద్ధత శిబిరంలో చోటు దక్కించుకోవడం థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది. దేశానికి ప్రాతినిధ్యం వహించడాన్ని ఎంతగా మిస్ అయ్యానో నాకు కాలం గుర్తు చేసింది. అవకాశం రావాలేగానీ మరోసారి దక్షిణాఫ్రికా జెర్సీతో చెలరేగి ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను' అని నీకెర్క్ ఇన్‌స్టాగ్రామ్‌లో తెలిపింది.

ఇప్పటివరకూ ఈమె సఫారీ టీమ్ తరపున194 మ్యాచులు ఆడింది. 107 వన్డేలు, 86 టీ20లు, ఒక టెస్టు మ్యాచ్ ఆడిన ఈ ఆల్‌రౌండర్ మూడు ఫార్మట్లలో కలిసి 204 వికెట్లు పడగొట్టింది. నీకెర్క్ సారథ్యంలో 50 వన్డేలు, 30 టీ20లు ఆడిన దక్షిణాఫ్రికా 29 వన్డేల్లో, 15 పొట్టి క్రికెట్ మ్యాచుల్లో గెలుపొందింది.

వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకొని సెలెక్టర్లు ఎంపిక చేసిన 20 మంది బృందంలో నీకెర్క్ ఒకరు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 1వ తేదీవరకూ డర్బన్ వేదికగా జరుగబోయే ఈ సన్నాహక శిబిరంలో ఆమె పాల్గొననుంది. ఈ క్యాంప్ తర్వాత పాకిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది దక్షిణాఫ్రికా. దాంతో, ఫామ్ చాటుకొని.. ఫిటెనెస్ నిరూపించుకొని సెలెక్టర్ల దృష్టిలో పడాలనుకుంటుందీ మాజీ కెప్టెన్. ఒకవేళ పాక్ పర్యటనకు ఎంపికైతే.. వరల్డ్ కప్ స్క్వాడ్‌లోనూ నీకెర్క్ ఉండే అవకాశముంది.

# కేరళ లీగ్‌లో ఆఖరి బంతికి హైడ్రామా..

### సిక్సర్ కొట్టి గెలిపించిన ఆషిక్

### కేరళ క్రికెట్ లీగ్‌లో కొచ్చి బ్లూ టైగర్స్ ఉత్కంఠ విజయం

### చివరి బంతికి సిక్సర్ కొట్టి హీరోగా నిలిచిన ముహమ్మద్ ఆషిక్

### కేవలం 51 బంతుల్లో 121 పరుగులతో చెలరేగిన సంజూ శాంసన్

### 237 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన కొచ్చి జట్టు

### వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసిన కొచ్చి టైగర్స్

### 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా సంజూ శాంసన్ ఎంపిక




**కేరళ:** కేరళ క్రికెట్ లీగ్ (కేసీఎల్) 2025లో జరిగిన ఓ మ్యాచ్ అభిమానులకు అసలైన టీ20 మజాను పంచింది. ఆఖరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన పోరులో ఏరీస్ కొల్లాం సెయిలర్స్‌పై కొచ్చి బ్లూ టైగర్స్ నాలుగు వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. భారత స్టార్ ఆటగాడు సంజూ శాంసన్ (121) ఆకాశమే హద్దుగా చెలరేగి సెంచరీతో గెలుపునకు బలమైన పునాది వేయగా, చివరి బంతికి సిక్సర్ బాదిన ముహమ్మద్ ఆషిక్ కొచ్చి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కొల్లాం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 236 పరుగుల భారీ స్కోరు సాధించింది. విష్ణు వినోద్ (94), కెప్టెన్ సచిన్ బేబీ (91) పరుగులతో కొచ్చి బౌలర్లను ఊచకోత కోశారు. అనంతరం 237 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కొచ్చి జట్టుకు సంజూ శాంసన్ అండగా నిలిచాడు. కేవలం 51 బంతుల్లోనే 121 పరుగులు చేసి జట్టును గెలుపు దిశగా నడిపించాడు.

అయితే, శాంసన్ ఔటయ్యాక మ్యాచ్ ఉత్కంఠగా మారింది. చివరి ఓవర్లో కొచ్చి విజయానికి 17 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో ఉన్న ముహమ్మద్ ఆషిక్.. షరీఫుద్దీన్ వేసిన తొలి రెండు బంతులను ఫోర్, సిక్సర్‌గా మలిచాడు. మూడో బంతికి సింగిల్ తీయగా, నాలుగో బంతికి అల్ఫీ ఫ్రాన్సిస్ జాన్ రనౌట్ అయ్యాడు. ఐదో బంతికి పరుగులేమీ రాలేదు. దీంతో చివరి బంతికి ఆరు పరుగులు కావాల్సిన ఉత్కంఠభరితమైన పరిస్థితి ఏర్పడింది. ఈ కీలక సమయంలో ఆషిక్ ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా భారీ సిక్సర్ బాదడంతో కొచ్చి శిబిరంలో సంబరాలు అంబరాన్నంటాయి.

ఈ విజయంతో కొచ్చి జట్టు టోర్నీలో వరుసగా మూడో గెలుపును నమోదు చేసింది.

# యూఎస్ ఓపెన్‌లో హైడ్రామా..

### ఫస్ట్ రౌండ్‌లోనే మెద్వదేవ్ ఓటమి..

### రాకెట్‌ను విరగొట్టిన రష్యన్..



**న్యూయార్క్:** యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో హైడ్రామా చోటుచేసుకున్నది. గ్రాండ్ స్లామ్ ఫస్ట్ రౌండ్‌లోనే మాజీ చాంపియన్ డానియల్ మెద్వదేవ్ ఓటమి పాలయ్యాడు. రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో ఫ్రెంచ్ ప్లేయర్ బెంజిమన్ బాంజీ విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఓ నాటకీయ పరిణామం చోటుచేసుకున్నది. మూడవ సెట్‌లో మెద్వదేవ్ ఓడిపోతున్న సమయంలో.. ఓ ఫోటోగ్రాఫర్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. దీంతో చైర్ అంపైర్ మరోసారి బాంజీకి ఫస్ట్ సర్వ్ చేసే అవకాశం ఇచ్చాడు. అప్పుడు 3-6, 5-7, 4-5 స్కోరుతో బాంజీ చాంపియన్‌షిప్ పాయింట్ కోసం ఎదురుచూస్తున్నాడు.

ఫోటోగ్రాఫర్ అడ్డురావడంతో ఆ సమయంలో మెద్వదేవ్ మైదానంలో హంగామా చేశాడు. ప్రత్యర్థికి మళ్లీ ఫస్ట్ సర్వ్ ఇవ్వడాన్ని అడ్డగించాడు. ఆ తర్వాత తన అరుపులతో స్టేడియంలోని ప్రేక్షకుల్ని రెచ్చగొట్టాడు. కాసేపు ప్రేక్షకులు మెద్వదేవ్‌కు అనుకూలంగా అరిచారు. సుమారు ఆరున్నర నిమిషాల పాటు మ్యాచ్ ఆగిపోయింది. అయితే ఆ కీలకమైన మూడవ సెట్‌లో బ్రేక్ పాయింట్ సాధించిన మెద్వదేవ్ ఆ తర్వాత ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు.

ఇక నాలుగో సెట్‌లో రష్యన్ ప్లేయర్ దూకుడు ప్రదర్శించాడు. 0-6 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. ఒక్కసారి మ్యాచ్ ఉత్కంఠకు చేరింది. దాదాపు ఓటమి ఖాయనుకున్న దశలో మెద్వదేవ్.. వరుసగా రెండు సెట్లు కొట్టేసి .. మ్యాచ్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లాడు. అయితే చివరి సెట్‌లో మాత్రం ఫ్రెంచ్ ఆటగాడు బెంజిమన్ బాంజీ తన సత్తా చాటాడు. 6-4 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. దీంతో మెద్వదేవ్ ఫస్ట్ రౌండ్‌లోనే యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది.

ఓడిన ఆవేశంలో మెద్వదేవ్ తన వద్ద ఉన్న రాకెట్లను విరగొట్టాడు. ప్లేయర్ల కుర్చీపై కూర్చుని తీవ్ర అసహనంతో రగిలిపోయాడు. రాకెట్‌ను నేలకేసి కొట్టాడు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకు చోటు

### ప్రశంసలు కురిపించిన సినీ, రాజకీయ ప్రముఖులు

### మరెన్నో మైలురాళ్లు చేరుకోవాలని పవన్ ఆకాంక్ష



**టాకీస్:** భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు-దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ... నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు-పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' చిత్రంలో నటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటు-డు పవన్ కల్యాణ్ సైతం సోషల్ మీడియా ద్వారా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా.. ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు- సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

## తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణీతీ చోప్రా

**టాకీస్:** ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని




ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

## 41 ఏళ్ల క్రియేటివ్ ప్రయాణానికి ముగింపు..

### అదే చివరి చిత్రం అని ప్రకటన

**టాకీస్:** భారత సినిమా పరిశ్రమలో విలక్షణమైన హాస్యాన్ని, సున్నితమైన కథనాలను తెరపై ఆవిష్కరించిన ప్రఖ్యాత దర్శకుడు ప్రియదర్శన్ తన డైరెక్షన్ కెరీర్‌కు వీడ్కోలు పలకనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. 41 ఏళ్ల సినిమాటిక్ ప్రయాణం తర్వాత తన 100వ చిత్రంతో దర్శకత్వం నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్టు తెలిపారు. మలయాళంలో రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ప్రియదర్శన్, హిందీ సినిమాలలో 'హేరా ఫేరీ', 'భూల్ భులయ్యా', 'హంగామా' వంటి అద్భుత హాస్య చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా ఎదిగారు. తెలుగులోనూ అక్కినేని నాగార్జునతో 'నిర్ణయం', నందమూరి బాలకృష్ణతో 'గాండీవం' చిత్రాలు తెరకెక్కించారు.



ప్రస్తుతం అక్షయ్ కుమార్, పరేష్ రావల్, సంజయ్ దత్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న 'హేరా ఫేరీ 3' సినిమాను ప్రియదర్శన్ డైరెక్ట్ చేస్తున్నారు. అలాగే, అక్షయ్ కుమార్‌తో కలిసి ఆయన 'ఒప్పం' హిందీ రీమేక్ 'హైవాన్' తెరకెక్కిస్తున్నారు. ఈ రెండు సినిమాల తర్వాత, తన 100వ సినిమాగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌తో కలిసి ఒక చిత్రం చేయనున్నట్టు చెప్పారు."మొదటి సినిమా నుంచి ఇప్పటివరకు 41 ఏళ్లు గడిచిపోయాయి. డైరెక్షన్ పరంగా నేను పూర్తిగా అలసిపోయాను. నా 100వ సినిమాతో ఈ ప్రయాణానికి ముగింపు పలికే సమయం వచ్చింది" అని ప్రియదర్శన్ ప్రకటించారు.

ప్రియదర్శన్ కూతురు కల్యాణీ ప్రియదర్శన్ ఇప్పటికే దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో తనదైన గుర్తింపు తెచ్చుకుంది. 'హలో', 'చిత్రలహరి', 'రణరంగం' వంటి సినిమాల్లో నటించిన కల్యాణీ, ఇప్పుడు నస్లేన్ హీరోగా 'లోకా ఛాప్టర్ 1: చంద్ర' అనే చిత్రంలో నటించింది. ఈ సినిమా ఆగస్టు 28న విడుదల కానుంది. మరి కొద్ది రోజులలో కూతురి సినిమా విడుదల కానుండగా, ఈ సమయంలో ప్రియదర్శన్ రిటైర్మెంట్ ప్రకటన కొందరిని భావోద్వేగానికి గురి చేస్తుంది.




## చేసింది 8 సినిమాలు.. రెండే బ్లాక్ బస్టర్స్..

టాకీస్: సినీరంగంలో ఎన్నో సంవత్సరాలుగా రాణిస్తున్న చాలా మంది హీరోయిన్లు ఇప్పటికీ సరైన సక్సెస్ అందుకోలేకపోయారు. వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేసినప్పటికీ బ్రేక్ రాని ముద్దుగుమ్మలు ఉన్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం ప్రత్యేకం. వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వస్తున్నాయి. కానీ ఒక్క హిట్టు మాత్రమే అందుకుంది.

చాలా కాలంగా సినీరంగంలో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఇప్పటివరకు 8 సినిమాల్లో నటించింది. కానీ అందులో ఒక్కటి మాత్రమే హిట్టయ్యింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. తనే హీరోయిన్ నిధి అగర్వాల్. 2017లో మున్నా మైఖేల్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2018లో సవ్యసాచి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీ అంతగా ఆకట్టుకోలేక పోయింది. అయినప్పటికీ ఈ బ్యూటీకి వరుస అవకాశాలు వచ్చాయి. తెలుగులో మిస్టర్ మజ్ను, హీరో వంటి చిత్రాల్లో నటించింది.

తెలుగుతోపాటు తమిళంలోనూ పలు అవకాశాలు అందుకుంది. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ మాత్రమే బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్టు అయ్యింది. ఈ మూవీతో ఏకైక విజయాన్ని అందుకుంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ సరసన హరి హర వీరమల్లు సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు ప్రభాస్ సరసన రాజా సాబ్ చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమాతో సరైన బ్రేక్ కోసం చూస్తుంది. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా మూవీ రాజా సాబ్ ఈ ఏడాదిలో విడుదల కానుంది. ఈ సినిమాతో పాటు నిధికి తెలుగు, తమిళం భాషలలో మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.



**టాకీస్:** అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత

# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

### నటి అనుపమ పరమేశ్వరన్

జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటున్నా.

## షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిక్

**టాకీస్:** కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.




పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ

టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.